# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



**WANTED** **విలేకరులు కావలెను**

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..



9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 50 | వరంగల్ | ఆదివారం, 02 నవంబర్ 2025 | పేజీలు : 03




## ఎండినా.. ఎంత సక్కగున్నవే..!

జనగామ - పాలకుర్తి ప్రధాన రహదారిపై నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ మార్గంలో లింగాల గణపురం మండలం చీటూరు గ్రామం నడిబొడ్డున ఓ ఎండిన మోడు వృక్షం చూపరులను ఆకట్టుకుంటుంది. మూలమలుపు వద్ద ఆ మోడు ఉండడంతో ప్రయాణికులు సైతం భలే ఉందని ఓ లుక్కేస్తున్నారు కూడా. కొందరైతే ఏకంగా ఆగి మరి ఆ వృక్షాన్ని చూస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఆకాశాన్ని తాకినట్లుగా వృక్షం ఉంటుందని కొందరు ప్రయాణికులు చెబుతున్నారు. అయితే ఈ ఎండి వృక్షం ఎప్పుడు కూలుతుందో నని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఎండిన మోడు వృక్షాన్ని పాలకుర్తి వాణి ప్రతినిధి తన కెమెరాలో బంధించారు. - పాలకుర్తి వాణి, లింగాలఘణపురం



## శిఖరంపై యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి చిత్రపటాలు

- నాయకులపై అభిమానాన్ని చాటుకున్న బండి చైతన్య రెడ్డి

2



## తుపాను బాధితులను వెంటనే ఆదుకోవాలి

- నష్టపోయిన పంటలను పరిశీలించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

3

## వైన్స్ వచ్చింది.. ఉద్యోగం పోయింది..

- రాంనగర్ బాలికల ఉన్నత పాఠశాలలో పీఈటీపై సస్పెన్షన్ వేటు

3



# శిఖరంపై యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి చిత్రపటాలు

■ **నాయకులపై అభిమానాన్ని చాటుకున్న బండి చైతన్య రెడ్డి**

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** ప్రపంచంలో అత్యంత ఎత్తైన ప్రాంతాల్లో ఒకటైన ఉమలింగ్లా పాస్ పర్వతంపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ గర్వాన్ని ప్రపంచానికి చాటిన యువకుడు బండి చైతన్య రెడ్డి. ఆయన సాహసయాత్రలో భాగంగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫోటోలను కూడా అక్కడ ప్రదర్శించారు. తాను నమ్మిన నాయకుల పట్ల ఉన్న అభిమానం, నిజాయితీ, ప్రజల కోసం కష్టపడే నాయకులు ఉన్నప్పుడు వారి పట్ల ప్రజలు చూపించే అభిమానానికి హద్దులు ఉండవన్నారు. ప్రపంచంలోనే మోటార్ వాహనాలు చేరగలిగిన అత్యంత ఎత్తయిన ప్రాంతమైన ఉమలింగ్లా పాస్ (ఉన్నతి 19,024 అడుగులు - లడఖ్, భారత్) వరకు ప్రయాణించానన్నారు. అక్కడి నుంచి మైనస్ 10 డిగ్రీల తీవ్రమైన చలిలో, మంచు కొండలను అధిగమిస్తూ కాలి నడకన పయనించి, సముద్ర మట్టానికి సుమారు 20,000 అడుగుల ఎత్తులో భారత జెండాను సగర్వంగా ఎగురవేశానని తెలిపారు.

# కల్లుగీత సభను విజయవంతం చేయండి



పాలకుర్తి వాణి, పెద్దవంగర: నవంబర్ 14న మానుకోట జిల్లాలో కల్లుగీత కార్మిక సంఘం మూడో మహా సభను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రథమ సలహాదారులు గినిగంటి మోహన్ అన్నారు. మహా సభ కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలన్నారు. గీతన్న భీమా పథకం అమలు చేయాలనీ, ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు నెల రోజుల్లోపు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు హాజరవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దవంగర సొసైటీ అధ్యక్షుడు అనపురం మొగిలి, బొమ్మెర శ్రీను, బొమ్మెర బిచ్చాలు ,చిట్యాల గ్రామ సొసైటీ అధ్యక్షులు యాకయ్య, వడ్డేకొత్తపెల్లి అధ్యక్షులు గురువయ్య , అవతాపురం అధ్యక్షులు తండాలసత్య నారాయణ ,సంపత్ గంట్లకుంట అధ్యక్షులు, బండి లచ్చయ్య ఎరుకల సమ్మయ్య ఉప్పరగూడెం అధ్యక్షులు బొమ్మెర సోమన్న పాల్గొన్నారు.





# అన్నదాతలు అధైర్య పడొద్దు

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

పాలకుర్తి వాణి, జనగామ: లింగాల ఘనపూర్ మండలం వనపర్తిలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను శనివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. దెబ్బ తిన్న పత్తి, మిర్చి, వరి పంటలకు సంబందించిన పూర్తి వివరాలను రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.పంట నష్ట నమోదు ను త్వరగా చేయాలనీ వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, రైతులు పాల్గొన్నారు.



# అఖండ జ్యోతిని విజయవంతం చేయాలి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఈ నెల 05న నిర్వహించే అఖండజ్యోతి దర్శనం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున్న భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు కోరారు. శనివారం దేవస్థానం ఆవరణంలో అఖండ జ్యోతి ప్రచార రథాలను ఆయన ప్రారంభించారు. ఈఓ మోహన్ బాబు మాట్లాడారు. శబరిమలై మకరజ్యోతిని పోలిన విధంగా క్షీరాద్రి శిఖరంపైన జ్యోతి వెలిగిస్తామన్నారు. పాలకుర్తి శ్రీ సోమేశ్వర క్షేత్రంలో దక్షిణ భారతదేశంలో మూడో అతిపెద్ద అఖండజ్యోతి ఇదే అన్నారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో తెలిపారు. అఖండ జ్యోతికి అవసరమైన నూనె, వత్తులు, కర్పూరాన్ని ప్రతీ ఇంటి నుంచి భక్తులు ప్రచారరథంలో అందజేయాలని తెలిపారు. ప్రచార రధాలు ఉమ్మడి వరంగల్, నల్లగొండ జిల్లాలో అఖండ జ్యోతి విజయవంతం కోసం ప్రచారం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సూపరిడెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# తుఫాన్ తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



పాలకుర్తి వాణి, పాలకుర్తి: మొంథా తుఫాన్ తో మండలంలో వరి, మొక్కజొన్న, పత్తి పంటల రైతులు విపరీతంగా నష్టపోయారని, నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల నష్టపరిహారం చెల్లించాలని బిజెపి మండల అధ్యక్షులు రవి కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన పాలకుర్తిలో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కు జూబ్లీ హిల్స్ ప్రచారంపై వున్న శ్రద్ధ పాలకుర్తి ప్రజలపై లేదని, ఒక్క రోజు ఏదో పైపైన తిరిగితే రైతుల కష్టం ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే పట్టించుకొని, ప్రభుత్వం ప్రకటించిన పరిహారాన్ని కాలయాపన చేయకుండా రైతులకు అందేలా చొరవ తీసుకోవాలన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :**

ఎఫ్ ఎస్ సి ఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి. వావిలాల, మల్లంపల్లి, పాలకుర్తి, దర్దేపల్లిలో పాలకుర్తి (FSCS) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల మొక్కల కొనుగోలు కేంద్రాలను పూజలు చేసి ప్రారంభించారు. వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరాగాని కుమార స్వామి పాల్గొన్నారు. మార్కెట్ డైరెక్టర్ గోనె అశోక్ రెడ్డి, గంగపురం స్వామి, దేవరాయ వెంకన్న, ఎఫ్ ఎస్ సి ఎస్ సీ ఈ ఓ సత్యనారాయణ రెడ్డి, ఏఈఓ రాధిక, ఎఫ్ఎస్సిఎస్ డైరెక్టర్లు గంట రామయ్య, చింత వెంకన్న, గూడ రాఘవులు, ఎడవెల్లి పుష్పలత, కర్ణాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదపాక భాస్కర్ పాల్గొన్నారు.



# తుఫాన్ బాధితులను ఆదుకోవాలి

## మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి వాణి, పాలకుర్తి: పాలకుర్తి మండలం లక్ష్మినారాయనపురంలో మెంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన వరి పంటలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులు కల్లాల దగ్గర బస్తలులేవు, కొనేవారు దిక్కులేరన్నారు. రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఇప్పుడు హడావిడి చేస్తోంది. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి ఇరవై ఐదు వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. మొక్కజొన్న, పత్తి పంటలు దెబ్బ తిన్నాయని, నష్టపరిహారం ఇవ్వకపోతే గ్రామాలలోని రైతులతో పెద్ద ఎత్తున రాస్తా రొకో, ధర్నాలు చేసి ప్రభుత్వం దిగి వచ్చేలా చేస్తామన్నారు.

# అమ్మాయి వివాహానికి రూ.65 వేల ఆర్థిక సాయం

పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్: మండలంలో నిరుపేద విశ్వబ్రాహ్మణ కుటుంబానికి చెందిన మరోజు బిష్మా చారి (అంధుడు), ఉపేంద్ర దంపతుల కుమార్తె జ్యోతి వివాహానికి ఆర్థిక సహాయం అందజేశారు స్వర్ణకార సంఘం సభ్యులు. రాష్ట్ర విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం సభ్యులు స్పందించి 65 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి మహేశ్వరం బ్రహ్మాచారి, సభ్యులు కొల్లోజు శ్రీనివాసా చారి, జనగామ పట్టణ అధ్యక్షులు వలబోజు చక్రపాణి, ప్రధాన కార్యదర్శి సరాబోజు ఆంజనేయులు, పాలకుర్తి మండల సీనియర్ నాయకులు శ్రీపాద ఉప్పలాచారి, పెందోట వెంకటాచారి, పట్టణ అధ్యక్షులు ముత్తోజు రాజు, శ్రీపాద శ్రీరాములు, కొండపర్తి విష్ణు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీసోమేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవం

పాలకుర్తి వాణి, పాలకుర్తి : జనగాం జిల్లా పాలకుర్తి లోని స్వయంభు శ్రీసోమేశ్వర లక్ష్మీన ర్సింహస్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం కార్తీక దీపోత్సవం వైభ వంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. దీపోత్స వంలో పాల్గొన్న మహిళలకు తాంబూలం, ప్రసాదం వాయినంగా అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సిబ్బంది ,భక్తులు పాల్గొన్నారు.

# వైన్ షాప్ వచ్చింది...! ఉద్యోగం పోయింది..!

పాలకుర్తి వాణి, మహబూబ్ నగర్ : మహబూబ్‌నగర్ జిల్లా రాంనగర్ బాలికల ఉన్నత పాఠశాలలో పీఈటీ గా పనిచేస్తున్న పుష్ప పేరుతో ఆమె భర్త ఇటీవల మద్యం టెండర్ వేయగా వారికి ధర్మపూర్ వైన్‌షాప్ లక్కీ డిప్‌లో దక్కింది. ఇందుకు సంబంధించి పుష్ప అధికారుల సమక్షంలో సంతకం చేసి తదనంతర ప్రక్రియను సైతం పూర్తి చేశారు. అయితే ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు మద్యం టెండర్లు దక్కించుకోవడానికి అర్హులు కాదని నిబంధనలు ఉండడంతో ఓ వ్యక్తి టెండర్ల ఖరారు రోజునే అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ అంశం మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ నేపథ్యంలో అధికారులు ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకొని విచారణ జరిపారు. పీఈటీ పుష్ప మద్యం టెండర్ల దాఖలు నుంచి షాపు దక్కేవరకు చేసిన ప్రక్రియలకు సంబంధించి అన్ని ఆధారాలు సేకరించి నివేదించగా పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్ ఇవాళ పీఈటీని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాదా వైన్ షాపు వచ్చిన సంతోషం ఏమోగానీ, ఉన్న ఉద్యోగం ఊడిపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు.

# సారూ.. దారి బాగుచేయరు!



పాలకుర్తి వాణి, పెద్దవంగర: ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎంతమంది నాయకులు మారినా.. ఈ దారి ఇబ్బందులు మాత్రం తప్పడం లేదు. మండల కేంద్రంలోని కొత్త ఎస్సీ కాలనీ నుండి వాగు ద్వారా ఏలవాని కుంట కట్ట మీదుగా తొర్రూరు, వలిగొండ ప్రధాన రహదారికి ఆనుకోని ఈ రోడ్డు ఉంది. ఈ రహదారిని దశాబ్దాలుగా పట్టించుకునే వారే కరువయ్యారు. కుంటకట్టపై చెట్లు అల్లుకోవటంతో ఈ దారిన పోయే ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. వర్షం వస్తే పెద్దవంగర గ్రామంలోని వరద నీరంతా వాగు ద్వారా ఈ ఎలవాని కుంటలోకే చేరుతుంది. స్థానిక అంగన్వాడి సెంటర్ నుండి కుంటకట్ట వరకు ఈ వాగు ఇసుకతో పుడుకుపోయి నడవటానికి కూడా వీలు లేకుండా మారింది. దారిలో కల్వర్టు ఉండి దానిపై నీరు నిల్వ ఉండటంతో కుంటను తలపిస్తుంది. అటు వైపు పంట పొలాలకు వెళ్ళే రైతులు నడుము లోతు నీటిలో వెళ్తూ నానా అవస్తలు పడుతున్నారు. వరి కోతల సమయం కావడంతో దారి లేకపోవడంతో ధాన్యాన్ని ఎలా తరలించాలో అర్థంకావడంలేదని తమ గోడు ఎవరితో చెప్పుకోవాలో తెలియడం లేదు అంటున్నారు అక్కడి రైతులు. దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న తమ సమస్యకు పాలకుర్తి శాసన సభ్యురాలు చొరవ తీసుకొని పరిష్కరించాలని వేడుకుంటున్నారు ఆ ప్రాంత రైతులు, స్థానికులు.

# నవీన్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

పాలకుర్తి వాణి, హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరు కొనసాగుతోంది. పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవాలనే సంకల్పంతో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. యూసుఫ్‌గూడ డివిజన్‌లో అభ్యర్థితో కలిసి తొలుత స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి.. అనంతరం ఎమ్మెల్యే శంకర్ గారితో కలిసి విస్తృత ప్రచారం ప్రారంభించారు.







# పార్వతమ్మకు ఘనంగా నివాళి

పాలకుర్తి వాణి, పాలకుర్తి : కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్, కాపు సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు, జనగామ 10 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ తోటా సత్యం తల్లి పార్వతమ్మ శుక్రవారం మృతి చెందగామృతి చెందగా సత్యం కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంఘం నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు కడారు రమేష్ బాబు, పట్టణ అధ్యక్షులు కడారు శ్రీనివాస్, పట్టణ కోశాధికారి నల్లగొండ నవీన్ , జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రాజు , భావండ్ల రాజు ,చందా ప్రభాకర్ బత్తుల భాస్కర్, గిరి సత్యనారాయణ ,గుండా రాజకుమార్ , కొంతం శ్రీనివాస్ , పంతుల విక్రమ్ ,నేతి శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341